క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు: తూర్పురాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆత్మకూరులోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ చర్యలపై ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వారి మద్దతు వైఎస్సార్‌సీపీకి ఉంటుందన్న నమ్మకం ఉందన్నారు. అది ఎన్నికల ఫలితాల్లో స్పష్టమవుతుందన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్లు శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, రూరల్ మండల కన్వీనర్ జితేంద్రనాగ్‌రెడ్డి ఉన్నారు.

నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం



ఆత్మకూరురూరల్: మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో ఆల్‌బెండాజోల్ మాత్రలు మిగించాలని సూచించారు.



ఉదయగిరి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకుడు జాన్‌ఇర్విన్



ఉదయగిరి: ఓటేసిన వైఎస్సార్‌సీపీపరిశీలకురాలు శాంతికుమారి



ఉదయగిరిలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



జలదంకిలోఓటు వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంటేరు



దుత్తలూరులో ఓటు వినియోగించుకున్న దివ్యాంగుడు



కలిగిరిలో బారులు తీరిన పట్టభద్రులు

ప్రశాంతంగా పోలింగ్



వింజమూరు: కాలు దెబ్బతిన్న యువకుడ్ని ఓటింగ్‌కు తీసుకెళుతున్న పోలీసులు



జలదంకి: ఓటేసేందుకు బారులుతీరిన పట్టభద్రులు

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో సోమవారం జరిగిన తూర్పురాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రుల ఓటింగ్ సరళి మందకొడిగా సాగగా, ఉపాధ్యాయ ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో పట్టభద్రులకు సంబంధించి ఉదయగిరిలో అత్యధికంగా 70.21 శాతం పోలింగ్ నమోదవగా, అత్యల్పంగా కలిగిరిలో 56.4 శాతం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించి కలిగిరి, జలదంకి మండలాల్లో నూరు శాతం పోలింగ్ నమోదైంది. వరికుంటపాడులోని పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలో వేంపాడుకు చెందిన ఓ టీడీపీ సానుభూతిపరుడు దొంగ ఓటేసేందుకు యత్నించగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అదే సమయంలో అక్కడే ఉన్న జేసీ కూర్మనాథ్ సదరు యువకుడిపై కేసు నమోదుచేయాలని ఎస్సై మహేంద్రనాయక్‌ను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ యంత్రంగం ప్రత్యేక చర్యలు తీసుకుంది. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ యంత్రాంగం సదుపాయాలు కల్పించింది. పోలింగ్ సరళిని ట్రెయినీ కలెక్టర్, ఆత్మకూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు జాన్‌ఇర్విన్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హోంగార్డు డీఎస్పీ చంద్రమౌళితో పాటు స్థానిక సీఐలు వీ గిరిబాబు, సాంబశివరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

కొండాపురం : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 121వ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు, 61వ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పట్టభద్రులకు సంబంధించి 888 ఓట్లు ఉండగా, 519 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 410, మహిళలు 118 మంది ఓటు వినియోగించుకున్నారు. 58.44 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి 27 ఓట్లు ఉండగా, 26 ఓట్లు పోలయ్యాయి. 96.30 శాతం ఓటింగ్ నమోదైంది. జేసీ కూర్మనాథ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎస్సై షేక్ ఖాజావలిని అడిగి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

జలదంకి: మండల కేంద్రమైన జలదంకిలో ఏర్పాటు చేసిన 122 నంబర్ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు, 62 నంబర్ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు ఓటు వినియోగించుకున్నారు. కావలి డివిజన్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ కేవీ సాంబశివారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏఎస్పీ ప్రసాద్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఎస్సై వీరేంద్రబాబుకు సూచించారు. కాగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటేసిన పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడి జలదంకిలో పట్టభద్రుల ఓటును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి మండలంలోని పట్టభద్రులు ఓటును వినియోగించుకునేలా కృషి చేశారు.

కలిగిరి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 65వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు, 130,131 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు ఓటు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం 53 ఓట్లు ఉండగా, 53 మంది ఓటు వినియోగించుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి 1617 ఓట్లకు గానూ 916 ఓట్లు పోలయ్యాయి. 56.17 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సరళిని వైఎస్సార్‌సీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలోని పోలింగ్ సరళి ఇలా..

పట్టభద్రులకు సంబంధించి

మండలం	ఓటర్లు	పోలైనవి	శాతం
సీతారామపురం	787	501	59.46
వరికుంటపాడు	747	469	62.78
ఉదయగిరి	1390	976	70.21
జలదంకి	981	660	67.27
దుత్తలూరు	844	502	59.47
కొండాపురం	888	519	58.44
వింజమూరు	1584	1075	67.86
కలిగిరి	1617	916	56.06

ఉపాధ్యాయులకు సంబంధించి

మండలం	ఓటర్లు	పోలైనవి	శాతం
సీతారామపురం	49	48	99
వరికుంటపాడు	39	38	99
ఉదయగిరి	116	111	98.86
జలదంకి	29	29	100
దుత్తలూరు	33	30	90.90
కొండాపురం	26	23	96.30
వింజమూరు	134	130	97.01
కలిగిరి	53	53	100



కొండాపురం: అధికారులను అడిగి పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న జేసీ



కొండాపురం: ఓటేసేందుకు వచ్చిన పట్టభద్రులు



జలదంకి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కావలి డివిజన్ ఎన్నికల ప్రత్యేకాధికారి సాంబశివారెడ్డి



కొండాపురం: ఓటేసిన దివ్యాంగ ఉపాధ్యాయుడు

ఓటెత్తిన పట్టభద్రులు



ఆత్మకూరులో ఓటేసేందుకు బారులుతీరిన పట్టభద్రులు



సోమశిల: అనంతసాగరంలో బారులు తీరిన ఓటర్లు

ఆత్మకూరు నియోజకవర్గంలోని పోలింగ్ సరళి ఇలా..

పట్టభద్రులకు సంబంధించి

మండలం	ఓటర్లు	పోలైనవి	శాతం
ఆత్మకూరు	2902	1936	66.71
మర్రిపాడు	1010	603	59.70
ఏఎస్‌పేట	1170	718	61.36
చేజర్ల	1150	734	63.82
అనంతసాగరం	1440	890	61.80
సంగం	1292	833	64.47

ఉపాధ్యాయులకు సంబంధించి

మండలం	ఓటర్లు	పోలైనవి	శాతం
ఆత్మకూరు	312	286	91.66
మర్రిపాడు	89	84	94.38
ఏఎస్‌పేట	50	50	100
చేజర్ల	63	56	88.88
అనంతసాగరం	67	67	100
సంగం	75	72	96

ఆత్మకూరు: నియోజకవర్గంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల కోసం 3, ఉపాధ్యాయుల కోసం 1 చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఉత్సాహంగా తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవగా, తొలి గంటలో ఉపాధ్యాయుల పోలింగ్ 16.6 శాతం, పట్టభద్రుల పోలింగ్ 5.52 శాతంగా నమోదైంది. అనంతరం గంటగంటకు పెరుగుతూ పోలింగ్ ముగిసే సమయానికి ఉపాధ్యాయుల పోలింగ్ 91.66 శాతం, పట్టభద్రుల పోలింగ్ 66.71 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. నుడా వైస్‌చైర్మన్, టీజీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. డీఎస్పీ ఎన్ కోటారెడ్డి ఆధ్వర్యంలో సీఐ ఎం నాగేశ్వరరావు, ఎస్సైలు ఎం శివశంకర్‌రావు, బీ రాజేష్, సాయి ప్రసాద్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కాగా ఓటింగ్ సరళిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు,జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, తదితరులు పరిశీలించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్, డాక్టర్ మేకపాటి దీప్తి దంపతులు, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ రాఘవేంద్రరెడ్డి, తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అనుమసముద్రంపేట: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏఎస్‌పేట జెడ్పీహైస్కూల్‌లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రులకు సంబంధించి 1170 ఓట్లు ఉండగా, 718 ఓట్లు పోల్ అయ్యాయి. 61 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి 50 ఓట్లకు గానూ 50 ఓట్లు పోల్ అయ్యాయి. నూరు శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి సుభద్రమ్మ తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం నుంచి ఓటర్లు తరలిరావడంతో 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై నరేష్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి, సంగం సీఐ రవినాయక్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి 1016 ఓట్లు ఉండగా, 603 ఓట్లు పోల్ అయ్యాయి. ఉపాధ్యాయులకు సంబంధించి 89 ఓట్లకు గానూ 84 ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా ఆత్మకూరు సీఐ నాగేశ్వరరావు, మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డి, ఏఎస్సై శ్రీనివాసుల రెడ్డి నేతృత్వంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. తహసీల్దార్ హేమంత్‌కుమార్ ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించారు. పోలింగ్ ప్రక్రియను ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ జాన్‌యర్విన్ పరిశీలించారు. తిక్కవరం గ్రామానికి చెందిన నరేష్ అనే పట్టభద్రుడు తన ఓటు తొలి జాబితాలో ఉండి రెండో జాబితాలో లేకపోవడంపై అధికారులను నిలదీశారు. తాను ఓటేసేందుకు హైదరాబాద్ నుంచి రాగా, ఓటు లేదని చెప్పడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మందకొడిగా సాగుతుండడంతో పోలింగ్ అధికారులతో మాట్లాడి పోలింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కొరత ఉండడంతో ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి దృష్టికి తీసుకెళ్లి అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయించారు. దీంతో పోలింగ్ శాతం పెరిగింది.

సంగం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రులకు రెండు పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటేసేందుకు ఉపాధ్యాయులు, పట్టభద్రులు బారులు తీరారు. పట్టభద్రులకు సంబంధించి 1292 ఓట్లు ఉండగా, 833 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి 75 ఓట్లకు గానూ 72 పోల్ అయ్యాయి. సాయంత్రం 4 గంటలకు 64 శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రత్యేక అధికారి బాపిరెడ్డి ఆత్మకూరు డీఎస్పీ ఎన్ కోటారెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ రవినాయక్, ఎస్సై నాగార్జునరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చేజర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, పట్టభద్రల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపందుకుంది. ఉపాధ్యాయులకు సంబంబంధించి 88.89 శాతం, పట్టభద్రులకు సంబంధించి 63.93 శాతం పోలింగ్ నమోదైంది. సీఐ రవినాయక్, ఎస్సై మరిడినాయుడు బందోబస్తును పర్యవేక్షించారు. ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు.

సోమశిల: అనంతసాగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి 67 ఓట్లకు గానూ 67 ఓట్లు పోల్ అయ్యాయి. పట్టభద్రులకు సంబంధించి 1377 ఓట్లకు గానూ 890 ఓట్లు పోల్ అయ్యాయి. 64.6 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.



మర్రిపాడు: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి



చేజర్లలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి



ఏఎస్‌పేట: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అధికారులు



ఆత్మకూరు: ఓటేసేందుకు వచ్చిన దివ్యాంగుడికి సాయం చేస్తున్న ఎస్సై శివశంకరరావు



సంగం: పోలింగ్ బాక్స్‌కు సీల్ వేస్తున్న దృశ్యం




ఆత్మకూరు: ఓటర్లకు స్లిప్‌లు రాసిస్తున్న పోలింగ్ సిబ్బంది

62.75శాతం పట్టభద్రుల పోలింగ్ నమోదు

• 89.75 శాతం ఉపాధ్యాయ పోలింగ్

కావలి: నియోజకవర్గంలో పటభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రులకు సంబంధించి 13,501 ఓట్లు ఉండగా, 8,472 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.62.75 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి 1,123 ఓట్లు ఉండగా, 1,008 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 89.75 శాతం పోలింగ్ నమోదైంది. కావలి పట్టణం, మండలానికి సంబంధించి పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు సంబంధించి 9,372 ఓట్లు ఉండగా, 5,954 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి 921 ఓట్లు ఉండగా, 817 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దగదర్తి మండలానికి సంబంధించి పట్టభద్రుల ఓట్లు 1,038కు గానూ 856 ఓట్లు పోల్ అయ్యాయి. ఉపాధ్యాయులకు సంబంధించి 49 ఓట్లకు గానూ 48 ఓట్లు పోల్ అయ్యాయి. కావలిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. కావలిలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సీహెచ్ విజయారావు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుండడంతో కావలి డీఎస్పీ ఎం వెంకటరమణ, వన్ టౌన్ సీఐ కే శ్రీనివాసరావు, సిబ్బందిని అభినందించారు.



కావలి: ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: బోగోలు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విశ్వనాథరావుపేట జెడ్పీ హైస్కూల్‌లో అధికారులు మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల కోసం రెండు, ఉపాధ్యాయుల కోసం ఒకటి వంతున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 1408 ఉండగా, 962 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 68.32 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి 46 ఓట్లు ఉండగా, 42 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 91.3 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా ఏఎస్పీ (క్రైమ్స్) ప్రసాద్, కావలి డీఎస్పీ వెంకటరమణ, బిట్రగుంట ఇన్‌చార్జి ఎస్సై ఆదిలక్ష్మి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ పోలింగ్ సజావుగా సాగేలా పటిష్ట చర్యలు చేపట్టారు.



కావలి: ఓటేసేందుకు బారులు తీరిన ఉపాధ్యాయులు

అల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రులకు రెండు, ఉపాధ్యాయులకు ఒకటి చొప్పున కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో పట్టభద్రులకు సంబంధించి 1864 ఓట్లు ఉండగా, 1338 ఓట్లు పోల్ అయ్యాయి 71.78 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి 107 ఓట్లకు గానూ, 101 ఓట్లు పోల్ అయ్యాయి. 94.39 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు తన పట్టభద్రుల ఓటు హక్కును 139 పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. ఏఎస్పీ ప్రసాద్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను పరిశీలించారు.



కావలి: ఓటేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు



అల్లూరులో నాయకులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి



బిట్రగుంట: విశ్వనాథరావుపేటలోని పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏఎస్పీ ప్రసాద్

పరామర్శ



జలదంకి: మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మను ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల కాలు జారిపడడంతో గాయపడిన ఇందిరమ్మ ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కావలిలోని జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల నివాసానికి చేరుకుని ఆమెను పరామర్శించారు. ఇటీవల తల్లిని పోగొట్టుకున్న శివలీల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్ర రెడ్డి, నాయకులు గుర్రం ధనుష్, రావి ప్రసాద్, వర్ధినేని మురళి, వట్టికాల బాలయ్య, జ్యోతి రామచంద్రరావు, అన్నారెడ్డి చంద్రారెడ్డి ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం తథ్యం



కలిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి

సీతారామపురం/కలిగిరి: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. సీతారామపురం, కలిగిరిలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించారని, తమ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీ సాధిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనపై నమ్మకంతో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ఖాయమన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీనేత ఎస్ శాంతికుమారి, కలిగిరి జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు కాటం రవీంద్రారెడ్డి, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, నాయకులు దుర్గాప్రసాద్, తిరుపతయ్య, తిరుపతిరెడ్డి, మాబయ్య, తదితరులు పాల్గొన్నారు.